

మాట్లాడుతున్న ఎస్ఐ మమత

## అందెలో 'కనువిప్పు'

**మిరుదొడ్డి, డిసెంబరు 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అందె గ్రామంలో గురువారం రాత్రి కనువిప్పు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు కళాజాత బృందం, తెలంగాణ సాంస్కృతిక శాఖ కళా బృందం ప్రదర్శించిన సందేశాత్మక నాటికల ద్వారా మూఢ నమ్మకాలు, సైబర్‌నేరాలు, మత్తుపదార్థాల వినియోగం, మహిళల భద్రత, యువతలో చట్ట అవగాహనవంటి అంశాలపై ప్రజలకు చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ మమతా, సర్పంచ్ కడారి యాదగిరి, ఉపసర్పంచ్ పర్శ రాములు, ప్రవీణ్, వరాల రాజకుమార్, మాజీ ప్రజాప్రతినిధులు లింగం శంకర్, కళాకారులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## పొగమంచు కురుస్తోంది-ప్రయాణం జర జాగ్రత్త : ఎస్ఐ

**పుల్కల్, డిసెంబరు 26, (ప్రభాతవార్త):** శీతాకాలం దృష్ట్యా ప్రతి నిత్యం తెల్లవారుజాము నుంచి ఉదయం 10 గంటలవరకు పొగమంచు కురుస్తోందని వాహనదారులు, ప్రయాణీకులు జర జాగ్రత్తగా ప్రయాణం చేయాలని ఎస్ఐ ఎస్ విశ్వజన్ సూచించారు. ప్రధాన రహదారులపై ప్రయాణించే వాహన చోదకులు వేగ నియంత్రణ పాటించాలని, ఎదురుగా వచ్చే వాహనాలకు పొగ మంచుతో కానరాకుండా ఉన్నాయని, వాహనాలకు లైట్లు వేసుకుని, హారన్ ఇస్తూ వాహనాలను తోలాలన్నారు. వాహనాలను నిదానంగా జాగ్రత్తగా తోలుతూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాల్సి న అవసరం ప్రతి వాహన చోదకుడి పై ఉందని ఎస్ఐ విశ్వజన్ మండల ప్రజలకు సూచించారు.


పుల్కల్ ఎస్ఐ విశ్వజన్


ఆసుపత్రి వార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

## ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**పాపన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త :** ప్రజారోగ్య పరిరక్షణకు వైద్యసిబ్బంది కృషిచేయాలని మెదక్‌జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వ్యాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజు హాస్పిటల్‌కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీలు లక్ష్యం ఉండని, ఇప్పటిదాకా ఎన్నిచేశారని సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్ఠి సారించాలని లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజారోగ్య పరిరక్షణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లాలో ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడినాయని తెలిపారు. హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా విద్యుత్ కనెక్షన్ తొలగిస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు

**సంఘటన స్థలాన్ని సందర్శించిన పోలీసులు**


చెరువుముందరి తండాలో విద్యుత్ కనెక్షన్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

**టేక్మాల్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెరువు ముందరతండాలో తాగునీటి సరఫరాకు ఉపయోగించే మోటర్ కనెక్షన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పనిగట్టుకుని తొలగిస్తున్నారని, దీంతో నీటి ఎద్దటి ఏర్పడుతుందని తండవాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, టేక్మాల్ ఎస్సై అరవింద్‌కుమార్ సిబ్బందితో వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్ కనెక్షన్‌ను తిరిగి ఇప్పించారు. అల్లాదుర్గం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేణుకరెడ్డి తండావాసులతో మాట్లాడుతూ ప్రజలను ఇబ్బంది పెట్టేవిధంగా ఎవరూ ప్రవర్తించిన వారిపై కేసులతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కమ్యూనిస్టులు లేనిదే పోరాటాలే లేవు

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కార్యదర్శి ఆనంద్**



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్

**నారాయణఖేడ్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ 101వ వార్షికోత్సవం సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కార్యాలయం వద్ద జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.ఆనంద్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆవిరవించినప్పటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో కార్మికుల కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసిన ఘనత సిపిఐ పార్టీకి ఉందన్నారు. అదేవిధంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగింది. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తిచేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర వహించిందని చెప్పారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే శత వార్షికోత్సం ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు చిరంజీవి సిహెచ్ అశోక్ లక్ష్మణ్ రాములు సల్మాన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని వృద్ధుడు మృతి

**నర్సాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ రంజిత్ కుమార్‌రెడ్డి కథనం ప్రకారం... నర్సాపూర్‌లోని శివాలయం వీధిలో నివసించే బాటారం భద్రప్ప(70) బజ్జీల వ్యాపారం చేస్తూ ఇద్దరి భార్యలతో జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. కాగా ఈనెల 25న నర్సాపూర్‌లోని మెదక్ రోడ్డులో వి చాయ్ సెంటర్ పక్కన బజ్జీల బండిలో బజ్జీలు అమ్ముకొని తిరిగిఎక్సెల్ మోపేడ్‌పై ఇంటికి వస్తుండగా మెదక్ నుంచి పల్సర్ బైక్ ఢీకొట్టిందని చెప్పారు. దీంతో భద్రప్పకు తీవ్రగాయాలయ్యాన్నారు. చుట్టుపక్కలవారు గమనించి హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచార అందించారని తెలిపారు. కుటుంబ సభ్యులు వచ్చేసరికి భద్రప్ప మృతిచెందాడని తెలిపారు. భర్త మృతికి కారణమైన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని మృతుడి భార్య శంకరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడు భద్రప్ప భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## పిచ్చి మాటలు మాట్లాడితే సహించేదిలేదు

**-మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్**


సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్

**గజ్వేల్, డిసెంబరు 26 (ప్రభాతవార్త):** రెండు సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఫాంహౌజ్‌లో పండుకొని బయటకు వచ్చి మీడియా సమావేశంలో పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారని సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమాన్ని గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించగా ప్రజ్ఞాపూర్‌లోని హరిత రెస్టారెంట్ నుండి మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్‌లను మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డిలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరిత రెస్టారెంట్ నుండి ఫంక్షన్‌హాల్‌వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లు గెలవడంతో కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు. అందుకే ఫాంహౌజ్ నుండి బయటకు వచ్చి మీడియా సమావేశం ఏర్పాటుచేసి రాష్ట్రంలో బిఆర్ఎస్ పరిస్థితి ధీనావస్థకు చేరుకుందనే భయంతో మాట్లాడుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఇష్టంవచ్చినట్లు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల వల్లే ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. గ్రామ పంచాయతీల్లో గెలిచిన సర్పంచ్‌లు కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చూడాలన్నారు. గెలిచిన సర్పంచ్‌లు ప్రతి ఒక్కరూ గ్రామాల్లో పార్టీలకతీతంగా పనిచేయాలని సూచించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సూచించారు. నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి అందేలా చూడాలన్నారు. అనంతరం మాజీఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ, గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకుల మధ్య పంపకాల పంచాయితీ ఏర్పడిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్నారని, ప్రజలు గమనించి కాంగ్రెస్ బల పరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించారన్నారు. సర్పంచ్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

### సిద్దిపేట సిపిని మార్చాలి

**-మంత్రుల సభలో కాంగ్రెస్ నాయకుల మొర**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్‌ను మార్చాలని సాక్షాత్తు మంత్రుల సభలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మొరపెట్టుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలికారని, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేశారని, ఆయనను వెంటనే మార్చాలని మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షుడు చిట్టి దేవేందర్‌రెడ్డి, మడుపు భూంరెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్లు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్‌తో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


కనకరాజును సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**వర్గల్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి స్థాయినిమరిచి గల్లీ లీడర్‌గా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కనకరాజుతోపాటు పాలకవర్గం శుక్రవారం వంటేరు ప్రతాప్ రెడ్డిని కొంపల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కనకరాజుతో పాటు పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో అత్యధికంగా రెండు స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, మేజర్ గ్రామ పంచాయతీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు లేక పరిస్థితి దయనీయంగా మారిందని, కెసిఆర్ రైతులను రాజు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి రైతులను బిచ్చగాళ్ల చేసేవిధంగా పరిపాలన నిర్ణయాలు ఉన్నా యని తెలిపారు. ఇప్పటివరకు రైతులకు రైతుబంధు ఈదఫా ఇవ్వలేదని తెలిపారు. రైతులకు విద్యుత్, యూరియా, విత్తనాలు సరఫరా చేయడంలో, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గెలిచిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్గల్ వైస్ ఎంపిపి మండల మాజీ ప్రెసిడెంట్ కడపల బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కొండల్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వార్డుసభ్యులు ఎం.అశోక్, డి.అశోక్, రజిత, బాలమణి, కరుణాకర్‌గౌడ్, యాదగిరి, శేఖర్, నరేందర్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రంగౌడ్, అశోక్, పర్వతాలు, మైపాల్‌రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజుగౌడ్, భాస్కర్‌గౌడ్, వీరేశం, రామచంద్రం, లక్ష్మారెడ్డి, రామకృష్ణ, కనకయ్య, కనకరాజు, భాస్కర్, వెంకట్‌గౌడ్, మనోహర్‌గౌడ్, నవీన్‌రెడ్డి, నవీన్‌గౌడ్,రాంరెడ్డి, యశ్వంత్, సాయి, గణేష్, రవీందర్‌రెడ్డి,చందురెడ్డి, నందురెడ్డి, వంశీ, బున్ని అజయ్, హుస్సేన్, ప్రశాంత్‌గౌడ్, బాలు, బాలకృష్ణారెడ్డి, చైతుగౌడ్, కిష్టయ్య, లక్ష్మణ్, శ్రీను, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే యాసంగిలో పొలాలకు నీరు అందించాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

వచ్చే యాసంగికి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంట పొలాలకు నీరు అందించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్‌పై అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో ప్రభుత్వం సరైన ప్రణాళిక లేక రైతుల పంట పొలాలకు సాగునీరు అందించడంలో ఇబ్బందులు వచ్చాయని, సొంత డబ్బులు ఇచ్చి తాత్కాలిక కాలువలు తీసి నీరు అందించే పరిస్థితి వచ్చిందన్నారు. యాసంగి వరకు శాశ్వత కాలువలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలకు అవసరమయ్యే భూసేకరణ చేపట్టాలని, అందుకు కావాల్సిన నిధులు ఇవ్వాలని ఫోన్‌లో కలెక్టర్‌ను కోరారు. యాసంగి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇర్కోడ్, చంద్లాపూర్‌లో నిర్మించే లిఫ్ట్ పనులు వేగవంతం కావాలన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న చెక్ డ్యామ్ పనులు త్వరగా చేపట్టాలని చెప్పారు. కాలువల్లో పెరుకుపోయిన తుంగా, చెత్త చెదారం పూడిక తీయించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ గోపాల్‌కృష్ణ, శిరీష, వినమ్, అంజనేయులు, విద్యాసాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నకోడూరులో రైల్వే పనులు పరిశీలిస్తున్న హరీష్‌రావు

### రైల్వే లైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

రైల్వే లైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు రైల్వే అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిన్నకోడూరు, విఠలాపూర్ గ్రామాల మీదుగా జరుగుతున్న రైల్వే లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనులు రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, చిన్నకోడూరు సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, పార్టీ నాయకులు కూర మాణిక్యరెడ్డి, రాధాకృష్ణశర్మ, కీసర పాపయ్య, కాముని శ్రీనివాస్, అబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టులే

**సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

పేదల పక్షాన నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. సిపిఐ 101 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి ఘనంగా వేడుకలు నిర్వహించి మాట్లాడారు. ఉద్యమాల స్ఫూర్తితో సిపిఐ పార్టీగా ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. 1925 డిసెంబరు 26న ఏర్పడిన సిపిఐ ప్రజల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తు చేశారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి భూమి, భుక్తి కోసం శ్రామిక వర్గాల విముక్తికి రజాకార్లతో నాడు రణంచేసి దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత సీపీఐకి ఉందన్నారు.గత చరిత్ర స్ఫూర్తితో భవిష్యత్ తరాలకోసం ఎర్రజెండా పట్టుకొని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జనవరి 18న సిపిఐ శత వార్షికోత్సవాలు ఉత్సవాలు ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, జిల్లానుంచి వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు జేరిపోతుల జనార్దన్, గజ భీంకర్ బన్సీలాల్, ఎస్‌కె హరిఫ్, కర్ణాల చంద్రం, మిట్టపల్లి సుధాకర్, రామగళ్ల నరేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మంద పవన్, తదితరులు

## వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలి

**టేక్మాల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.. 24 గంటల్లో ఆసుపత్రి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు**

**టేక్మాల్, డిసెంబరు 26 ప్రభాతవార్త:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ఓపీ, ఐపీ,ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్ పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అని అడిగారు.

### 24 గంటల్లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి...

నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా ఆసుపత్రిలో షార్ట్ సర్క్యూట్ జరిగి ఆసుపత్రికి విద్యుత్ పూర్తిగా నిలిచిపోవడంతోపాటు కంప్యూటర్లు చెడి పోయినట్లు చెబుతున్నారు. దీంతో ఆసుపత్రికి మూడు నెలలుగా విద్యుత్ అంతరాయం ఏర్పడిందన్నారు. ఆసుపత్రికి తాత్కాలికంగా రెండు బల్బులు వేసుకొని విధులు నిర్వర్తిస్తున్నట్లు సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ఆసుపత్రి అధికారులకు చెప్పినా పట్టించుకో లేదని సిబ్బంది తెలిపారు. విద్యుత్ లేక వ్యాక్సిన్లను ఫ్రిజ్‌లో నిల్వ ఉంచలేక ఆయా ఆసుపత్రులకు తరలించాల్సి వచ్చింది. అంధకారంలో ఉన్న ఆసుపత్రిలో దోమల బెడద..రాత్రి పాముల భయంతో ఆసుపత్రిలో వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించేందుకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆసుపత్రి గ్రామ శివారులో ఉండటం, రాత్రి వేళల్లో పాములు లోపలికి వస్తుండడం భయాందోళన కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా, ఆసుపత్రి చుట్టూ దోమలు, పాముల బెడద ఎక్కువైందన్నారు. కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి ఫోన్ కలవక పోవడంతో స్థానిక తహసీల్దార్ తులసిరాంకు ఫోన్లో మాట్లాడుతూ 24 గంటల్లోనఆసుపత్రిలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలను జారీచేశారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురి మృతి

**పుల్‌కల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** పుల్‌కల్ పోలీసు ఠాణా పరిధిలోని శివంపేట గ్రామ శివారులో 161వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పుల్‌కల్ ఎస్ఐ విశ్వజన్ కథనం ప్రకారం... మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బుల్దానా తాలుకా నంబాకు చెందిన డ్రైవర్ షేఖ్ హుస్సేన్, షేఖ్ కరీం, షేఖ్ హసనొద్దీన్‌తో కలిసి ఎంహెచ్ 28 బీబీ 5723 బులేరో వాహనంలో గొర్రెలను తీసుకుని హైదరాబాద్‌లోని జియాగూడ మేకల మార్కెట్‌కు గురువారం బయలుదేరారు. శివంపేట గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారు జామున ముందుర వెళుతున్న కంటైనర్‌ను గుర్తించక అతివేగంగా ఢీకొందన్నారు. ప్రమాదంలో షేఖ్‌కరీం, షేఖ్ హసనొద్దీన్‌లకు బలమైన గాయాలు కాగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా షేఖ్ కరీం (36) అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు షేఖ్ హమీద్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విశ్వజన్ వివరించారు.

### బైక్ అదుపుతప్పి మరో వ్యక్తి మృతి...

శివంపేట గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం జక్కాపూర్ గ్రామానికి చెందిన కొండగల్ల విఠల్ (28) శుక్రవారం బైక్‌పై (టిజి 17ఏ 8520) ప్రయాణిస్తూ అదుపు తప్పి బోల్తా కొట్టాడు. జీవనోపాధి కోసం భార్య స్వాతితో కలిసి ఇస్నాపూర్‌లో ఉంటున్న విఠల్ పనినిమిత్తం స్వగ్రామానికి వచ్చి శుక్రవారం ఇస్నాపూర్‌కు వెళుతున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుకోగా విఠల్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడి జేబులో లభించిన ఆధారాలతో స్వాతికి ఫోన్‌చేసి సమాచారం అందించి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ విశ్వజన్ పేర్కొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుడు మృతి

**పాపన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త :** ఏడుపాయల ఆలయ పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని యాచకుడు(73) మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొన్ని రోజులుగా యాచకుడిగా ఓ వృద్ధుడు సంచారం చేస్తూ ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూన్న యాచకుడు చలి తీవ్రత ను తట్టుకోలేక శుక్రవారం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా వృద్ధుడు మృతి చెందినట్లు గుర్తించారు. అతడి దగ్గర ఎలాంటి ఆచూకీ లభ్యం కాకపోవడంతో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మృతుడి శరీరంపై నీలం రంగు చొక్క ధరించి తెల్లగడ్డం కలిగిఉన్నాడని, మృతుడిని గుర్తించిన సంబందీకులు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ 8712657920, మెదక్‌రూరల్ సీఐ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## ఢీకొన్న బైకులు.. ఇద్దరు యువకుల మృతి

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో పట్టణ సమీపంలోని రైల్వే గేటు జహీరాబాద్ బీదర్ రోడ్డుపై చోటు చేసుకుంది. పట్టణ పోలీసుల కథనం ప్రకారం... మండల పరిధిలోని దిడిగి గ్రామానికి చెందిన రాజు జహీరాబాద్ నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కర్ణాటకలోని బరూర్ గ్రామానికి చెందిన ఆసిఫ్‌బీదర్ నుంచి జహీరాబాద్ వెళుతూ ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయన్నారు. ప్రమాదంలో రెండు వాహనాలు నడుపుతున్న వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారన్నారు. మృతదేహాలకు పోస్టుమార్టంనిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించామన్నారు.

### రోడ్డు ప్రమాదంలో హెడ్‌కానిస్టెబుల్‌కు తీవ్ర గాయాలు

**చేర్యాల, డిసెంబరు 26, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో హెడ్‌కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలైన సంఘటన చేర్యాల శివారులోని గుర్జకుంట బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం...చేర్యాల పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పొన్నమల నరేందర్ శుక్రవారం ఉదయం బైక్‌పై సిద్దిపేట నుంచి చేర్యాలకు వస్తున్న క్రమంలో గుర్జకుంట బ్రిడ్జి వద్ద ఒక్కసారిగా కుక్క అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి 108 వాహనంలో చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహాపడిపూజ

**మనూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని దవ్వూర్‌లోని లొంక ఆజనేయస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం అయ్యప్పస్వామి మహాపడి పూజాకార్యక్రమాలు నేత్రపర్వంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 18మెట్లను అందంగా అలంకరించి మెట్టుమెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజాకార్యక్రమాలకు ఆయాప్రాంతాల నుంచి అయ్యప్ప స్వాములు చేరుకుని నృత్యాలుచేస్తూ పాటలను ఆలపిస్తూ చేపట్టిన పూజా కార్యక్రమాలు భక్తులకు ఆకట్టుకున్నాయి. మహాపడిపూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు, అయ్యప్పస్వాములకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో భూమయ్యగురుస్వామి, శ్రీనివాస్‌రెడ్డిగురుస్వామి, రాజేశ్వర్‌గురుస్వామి, గోపాల్‌రెడ్డిగురుస్వామి, కన్నె, కత్తి, గంట,గురుస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా మసులు కోవాలి

**-మనూర్ ఎస్ఐ కోటేశ్వరరావు**

**మనూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండల ప్రజలు వాతావరణం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ కోటేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఎస్ఐ కోటేశ్వర రావు మండలప్రజలకు పలుసూచనలు చేశారు. చలి, పొగమంచు కారణంగా ప్రయాణికులు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణాలు చేయకపోవడమే మంచిదన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను, కారును తోలేవారు సీటుబెల్టును విధిగా ధరించి రోడ్డెక్కాలన్నారు. అతివేగంతో, మద్యంసేవించి వాహనాలను తోలకూడదని, బయటకు వెళ్లిన తమ కోసం కుటుంబసభ్యులు ఎదురుచూస్తూ ఉంటారన్న విషయాన్ని గుర్తించి వాహనాలను తోలాలని ఎస్ఐ కోటేశ్వరరావు సూచించారు.

## విబిజి రాంజీ బిల్లును రద్దుచేయాలి

**-చిప్పల యాదగిరి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిప్పల యాదగిరి

**గజ్వేల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీసి పొట్టకొట్టేవిధంగా వివిజి రాంజీ బిల్లు ఉందని, వెంటనే ఆబిల్లును రద్దుచేయాలని దళితసంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చట్టాన్ని నిర్వీర్యంచేసి వివిజి రాంజీ బిల్లు పార్లమెంట్‌లో పెట్టడం జరిగిందని, ఆబిల్లువల్ల ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలు ఇబ్బందిపడతారని, వెంటనే ఆబిల్లును రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పొన్నాల కుమార్, మాల మహానాడు యువజన నాయకుడు నీరుడి స్వామి, బిసిసంఘం గజ్వేల్ నాయకుడు బాకి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కైవసమే బిజెపి లక్ష్యం

**-బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్

**గజ్వేల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కైవసమే బిజెపి ఎజెండా అని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక ప్రజ్ఞాగార్డెన్‌లో మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు ఆదేశాల మేరకు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాం రెడ్డి, పేర్ల శ్రీనివాస్, కుడిక్యాల రాములు, ఉప్పల మధు, కమ్మరి శ్రీను, నత్తి శివకుమార్, చెప్యాల వెంకట్‌రెడ్డి, నాగుముదిరాజ్, సుభాష్ చంద్రబోస్, రామచంద్రాచారి, నాయిని సందీప్‌కుమార్, మాదుగురి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు గెలిపించిన సర్పంచ్‌కు సన్మానం



సర్పంచ్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చి సర్పంచ్‌గా గెలిపించుకున్న గొర్రె శ్రీనివాస్‌ను శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, బండ్ల స్వామి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏ గ్రామంలో చూసినా బీరు, బిర్యానీ, డబ్బు, మద్యం ఏరులై పారాయని, చుంచనకోట గ్రామంలో గొర్రె శ్రీనివాస్‌ను ప్రజలు ఆదరించి 384 ఓట్ల మెజార్టీతో గెలిపించారన్నారు. శ్రీనివాస్ గెలుపు పట్ల హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సందటి రంగారెడ్డి, కర్రె బాబురావు, లింగరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

**-కండువాలు కప్పి మాజీ ఎమ్మెల్యే**



మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

**నాగల్‌గిద్ద, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇరాక్‌పల్లి గ్రామానికి చెందిన 30మంది యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరగా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పార్టీకండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. బిఆర్ఎస్‌లో చేరినవారిలో మారుతి, సచిన్, గౌతమ్, సంతోష్, మోహన్, నవనాథ్, మోహన్, శివరాజ్, మచ్చేందర్, శ్రీనివాస్, మొగులప్ప, రాజు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మనూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విఠల్‌రావుపాటిల్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సద్దాం, సలీమ్, రవి, పరమేష్, గణపతి, వెంకట్‌నాయక్, భూమప్ప, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగు రోడ్డు వద్ద రాకపోకలకు అవకాశం ఇవ్వాలి

**-ఎంపికి హత్నూర గ్రామస్థుల వినతి**

**హత్నూర డిసెంబరు 26, ప్రభాతవార్త:**
రీజినల్ రింగు రోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్)హత్నూర వద్ద రాకపోకలకు అవకాశం ఇవ్వాలని కోరుతూ మెదక్ ఎంపి రఘునందన్‌రావును హత్నూర గ్రామగ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు కలిసి శుక్రవారం వినతి పత్రం అందజేశారు హత్నూర గ్రామానికి చెందిన బిజెపి, బిఆరెస్, కాంగ్రెస్ నాయకులు, మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య, నల్లోల్ల పెంటయ్య, పొట్లగల్ల శంకర్‌తో పాటు అన్నిపార్టీల నాయకులు మెదక్ ఎంపి రఘునందన్ రావును కలిసి హత్నూర వద్ద ఎంట్రీ, ఎక్జిట్ కోసం చొరవతీసుకుని హత్నూర అభివృద్ధికి సహకరించాలని, హత్నూర గ్రామ అభివృద్ధి ప్రస్తుతానికి ఆశించిన స్థాయిలోలేదని రింగు రోడ్డు రాకపోకలు ఉంటే గ్రామం అభివృద్ధి అవుతుందని మెదక్ ఎంపికి వివరించారు. ఈసందర్భంగా మెదక్ ఎంపి రఘునందన్‌రావు సానుకూలంగా స్పందిస్తూ అవసరం అయితే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వద్ద ఈసమస్యను విన్నవిస్తానని చెప్పారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## శేఖాపూర్ రోడ్డును బాగు చేయండి

**-దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు**



దెబ్బతిన్న శేఖాపూర్ రోడ్డును పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
జహీరాబాద్ నుంచి శేఖాపూర్ మీదుగా కర్ణాటక సరిహద్దు బోనస్‌పూర్ వరకు గల ఆర్‌అండ్‌బి రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణానికి ఏ మాత్రం అవకాశంలేకుండా ఉందని, దెబ్బతిన్న రోడ్డును వెంటనే మరమ్మతులు చేయించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులతోకలిసి దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. ఈసందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ నిధులు ఉన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయించడం లేదని విచారం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని హోతి(కె) గ్రామంమీదుగా శేఖాపూర్, మల్చేల్మా, కుంచారం, తాండూర్‌వరకు నిత్యం వందలాది వాహనాలు తిరుగాడుతుంటాయని, రోడ్డు సరిగ్గాలేక నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని విస్మయం వ్యక్తంచేశారు. దెబ్బతిన్నరోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించకపోతే పరిసర గ్రామాలైన శేఖాపూర్, మల్చేల్మా, ఆనెగుంట, పర్సపల్లి, గొటిగార్‌పల్లి, బడంపేట్ తదితర గ్రామస్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో శేఖాపూర్ సర్పంచ్ మొహమ్మద్ చెష్మోద్దీన్, రేషన్‌డీలర్ అసోసియేషన్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు గడ్డమీది విజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెవైసి పేరుతో సైబర్ నేరాలు-జాగ్రత్త వహించండి

**కల్హేర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
కెవైసి పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ రవిగౌడ్ సూచించారు. శుక్రవారం ఎస్ఐ ఒక ప్రకటన విడుదల చేశారు. ఫేక్ కాల్స్, ఎస్ఎంఎస్‌ల ద్వారా బ్యాంక్, టెలికాం కంపెనీల నుంచి కాల్ చేస్తున్నామని, లేదా మెసేజ్‌లు వస్తే మీ వివరాలు, బ్యాంక్ వివరాలను ఎవరికి చెప్పవద్దన్నారు. ఓటిపిలు ఎవరికీ చెప్పవద్దని, సైబర్‌నేరాల విషయంలో పట్టణప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ రవిగౌడ్ అన్నారు.

## నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి కేవల్ కిషన్

**-సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు**



కేవల్ కిషన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

**నర్సాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
బడుగు బలహీన వర్గాల నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి కేవల్ కిషన్ అని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. శుక్రవారం కేవల్ కిషన్ 65వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ కేవల్ కిషన్ మెదక్ జిల్లా ప్రజలకు నిరంతరం చైతన్యస్ఫూర్తిని కలిగించిన మహావ్యక్తి అన్నారు. మెదక్ ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంచేసి భూస్వాములను గడగడలాడించిన ధీశాలుడని పేర్కొన్నారు. ప్రజలకోసం జీవితాంతం బ్రతకడమే కాకుండా పేద ప్రజలకు తన ఆస్తిని పంచిన ఆదర్శనేత కేవల్ కిషన్. కేవల్ కిషన్‌ను భౌతికంగా హత్య చేసినప్పటికీ ప్రజలలో నేటికీ కేవల్ కిషన్ ఆశయాలు బ్రతికే ఉన్నాయన్నారు. బ్రతికినంత కాలం బడుగు బలహీన వర్గాల పేద ప్రజల నిరంతరం పోరాడిన మహావ్యక్తి అని ఆయనచేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగభూషణం, సంగాగౌడ్, భూపాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటాం

**-జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి**



వసతిగృహాన్ని పరిశీలిస్తున్న లింగమూర్తి

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలుర వసతిగృహంలో నీటి అసౌకర్యం వల్ల విద్యార్థులు వసతిగృహం పక్కన ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి ఆరుబయట స్నానాలు చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి శుక్రవారం వసతిగృహాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రాజునికలిసి సమస్యను అడిగితెలుసుకున్నారు. హాస్టల్‌లో 20వేల నీటిసామర్థ్యంగల ట్యాంకు ఉన్నదని, మిషన్ భగీరథ నీళ్లు రావట్లేదని, బోరు ఉన్నా కూడా దానికి హ్యాండిల్ లేదని కళాశాల ప్రిన్సిపాల్ రాజు వివరించారు. ఈవిషయాన్ని జిల్లా కలెక్టర్, మంత్రి పిఎ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. అదనంగా 20వేల నీటిసామర్థ్యంగల ఓవర్‌హెడ్ ట్యాంకును, బోరుకు హ్యాండిల్‌ను, మూడు అదనపు తరగతి గదులను ఏర్పాటు చేయాలని, త్వరితగతిన పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారని తెలిపారు. మీర్జాపూర్, బల్లునాయక్‌తండ, జిల్లులగడ్డ గ్రామసర్పంచులు ఈ వసతిగృహ సౌకర్యాల కోసం రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతిగృహ విద్యార్థులకు మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా త్వరగా పనులు చేపట్టి నీటిసౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వారివెంట జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్, జై భీమ్ సైనిక్‌దళ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు దుంద్ర సుమన్ పాల్గొన్నారు.

## త్యాగాల చరిత్రగల పార్టీ సిపిఐ

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్**



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న గడిపె మల్లేష్

**హుస్నాబాద్‌టౌన్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
త్యాగాల చరిత్రగల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ అన్నారు. శుక్రవారం పార్టీ సిపిఐ 100 ఏళ్ల వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ ముందు పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు జనగాం రాజ్‌కుమార్, జంగ విజయ, మల్లారెడ్డి, ప్రసాద్, బాలయ్య, పాపిరెడ్డి, రఘుపతితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## 28న అల్లాదుర్గంలో గ్రామ సంకీర్తన

**అల్లాదుర్గం, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో పుష్య ధనుర్మాసాలను పురస్కరించుకుని ఈ నెల 28వ తారీఖున ఆరోగ్యం భాస్కర పేరుతో సంకీర్తన, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు శీలంకోట ప్రవీణ్‌శర్మ తెలిపారు. మొదటిసారి గ్రామదేవతల ప్రదర్శనలో గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని సూచించారు. శ్రీవేంకటేశ్వర, వీరభద్రుడి, బేతాళస్వామి, శివాలయం, పోచమ్మ, దుర్గామాత, పోలేరమ్మ, ఆంజనేయస్వామి, సంగమేశ్వరుడు, రేణుకఎల్లమ్మ, కేశనాథుడి ఆలయాలతోపాటు ఆయా ఆలయాలను దర్శించుకోవడం, సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అల్లాదుర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూచించారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

**-మండల ప్రజలకు ఉపాధి ఎపిఓ నర్సింహులు**

**సిర్గాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
ఉపాధిహామీ పథకంలో పశువుల, మేకలషెడ్, ఫామ్ ఫౌండ్స్, కోళ్ల ఫారం, చెక్‌డ్యాం, పొలంబాటలు, ఇంకుడుగుంతలు, బోర్‌వెల్ రీచార్జి, స్ట్రక్చర్స్, రూఫ్‌టాప్, హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ తదితర పనులను చేసుకునేవారు ఉంటే తమ దరఖాస్తులను కార్యాలయంలో అందచేయాలని ఉపాధిహామీ ఎపిఓ నర్సింహులు మండల ప్రజలకు సూచించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ఐక్యతతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు. సిద్దిపేట అర్బన్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈసందర్భంగా నూతన ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిని కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో అభినందించి మాట్లాడారు. ప్రజాసేవయే లక్ష్యంగా నూతన ఉపసర్పంచ్‌లు, సర్పంచ్‌లు ఒకరికి ఒకరు తోడై గ్రామాభివృద్ధికి కృషిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో ఎల్లుపల్లి, మిట్టపల్లి గ్రామాలు అవార్డులు సాధించి ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించారు.



ఉపసర్పంచ్‌ల ఫోరంను అభినందిస్తున్న హరీష్‌రావు

### నూతన కార్యవర్గం

ఉపసర్పంచ్‌ల ఫోరం సిద్దిపేట మండల అధ్యక్షుడిగా గందె నరేష్, ఉపాధ్యక్షుడిగా సృజనసంపత్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నరేందర్, కోశాధికారిగా సంతోష్, సలహాదారులుగా వాణికిరణ్, ఐరేని నర్సింలు, కార్యవర్గసభ్యులుగా శ్రీలతరఘు, కిరణ్‌గౌడ్, అంజనేయులు, బాలయ్య, రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఓటు వేయకుంటే ఇంటిని కూల్చేస్తారా

**-బేగరి రాములకు లక్ష రూపాయలు అందచేసిన ఎమ్మెల్యే**

**జహీరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
కోహీర్ మండలంలోని సజ్జాపూర్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుకి ఓటు వేయలేదన్న కోపంతో దళితుడు బేగరి రాములు ఇంటిని బుల్డోజర్‌తో ధ్వంసంచేయడం విచారకరమని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విస్మయం వ్యక్తంచేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మాణిక్‌రావు, బేగరి రాములు ఇంటిని సందర్శించి రాములును పరామర్శించి లక్షరూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. పంచాయతీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక, ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక ఓటర్లపై దాడులుచేయడం కాంగ్రెస్‌కు తగదని హెచ్చరించారు. ఇంటిని ధ్వంసంచేసిన వారికి కఠినశిక్షలు పడేవరకు పోరాటం చేస్తామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి బాధిత కుటుంబానికి నూతన గృహం కట్టిస్తామన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచనల మేరకు బేగరి రాములు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేశామన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, నాయకులు నామ రవికిరణ్, లక్ష్మపురం భూమన్న, హోతి సర్పంచ్ మచ్చేందర్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవికిరణ్, రాజ్‌శేఖరర్, సంపత్, నర్సింలు, గోవర్ధన్‌రరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గొల్ల నర్సింలు, మొగులయ్య, శివకాంత్‌రెడ్డి, డేవిడ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిని అందచేసిన ఎమ్మెల్యే

**ఝరాసంగం, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
అనారోగ్యానికి గురై హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న మండలపరిధిలోని జీర్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మరి మహేందర్‌కు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2 లక్షల 20వేల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## పేదలపక్షానే సిపిఐ

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**



ఇందిరాపార్కుచౌరస్తావద్ద సిపిఐజెండా ఆవిష్కరిస్తున్న మంద పవన్

**గజ్వేల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
ఎర్రజెండా, కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని, పేదల పక్షాన నిరంతరం సిపిఐ పార్టీ పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో సిపిఐ 101వ ఆవిర్భావదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరా పార్కు చౌరస్తావద్ద సిపిఐ అరుణపతాకాన్ని మంద పవన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికసంఘం నాయకులు మిట్టపల్లి సుధాకర్, రామగళ్ల నరేశ్, నర్సింహారెడ్డి, కానుగుల రమణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**-సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, చెన్నారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, చెన్నారెడ్డి

**గజ్వేల్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని నూతనంగా ఎన్నికైన దాచారం, దిలాల్‌పూర్ సర్పంచులు చెన్నారెడ్డి, జోగన్నగారి వెంకట్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానికవిలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్లే గజ్వేల్ మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుచుకున్నట్లు తెలిపారు. దాచారం, దిలాల్‌పూర్ గ్రామాల ప్రజలు తమను సర్పంచ్‌లుగా ఎన్నుకోవడం పట్ల సంతోషంగా ఉందని వారు అన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ 57వ వార్షిక ఉత్సవాలు

**-అంబారిపై అయ్యప్పస్వామి ఊరేగింపు**



అయ్యప్పస్వామి ఆలయంలో 57వ వార్షిక ఉత్సవాల దృశ్యం

**రామచంద్రాపురం, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
బిహెచ్‌ఈఎల్‌లోని అయ్యప్పస్వామి ఆలయ 57వ వార్షిక ఉత్సవాలు శుక్రవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేవారు. కావడి, పంచవాయిద్యాల మేళతాళాల మధ్య నగర ప్రధానవీధులగుండా అయ్యప్పస్వాములు భజనలు చేస్తూ అయ్యప్పస్వామి ఉత్సవవిగ్రహాన్ని అంబారిపై ఊరేగించారు. గత 57 సంవత్సరాలుగా డిసెంబరు 25న స్వామివారిని అంబారిపై ఊరేగిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని బిహెచ్‌ఈఎల్ ప్రాంతం అయ్యప్పస్వామి నామస్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు పివి రమణ, ఉపాధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి కె.సురేష్, పరమేశ్వరన్‌పిళ్ళైస్వామి, జగన్నాథ్‌రావుస్వామి, విశ్వనాథ్‌స్వామి, జగదీష్, ఉదయ్, శేషికాంత్, రామ్‌రెడ్డి, ప్రవీణ్, రాఘవ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 29న విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

**కల్హేర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:**
ఈనెల 29న విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని ఉదయం 10గంటలకు ఏర్పాటు చేసినట్లు తెలంగాణరాష్ట్ర విశ్రాంత ఉద్యోగులసంఘం నారాయణఖేడ్ యూనిట్ అద్యక్షులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులసంఘం సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్‌లు హాజరవుతున్నారన్నారు. నారాయణఖేడ్, మనూర, నాగల్‌గిద్ద, కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్, నిజాంపేట మండలాల్లోని విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని సూచించారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**అక్కన్నపేట, డిసెంబరు 26, ప్రభాతవార్త**
మండలంలోని నందారం గ్రామంలో మొదటివిడత ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల పశు వైద్యాధికారిణి సుకన్య ఆధ్వర్యంలో శుక్రవారం గొర్రెలు, మేకలకు గ్రామసర్పంచ్ సుగుర్తి శ్రీలత బాలరాజు, ఉపసర్పంచ్ లింగాల కనుకయ్యలు మందులు వేయడంతో పాటు పంపిణీచేశారు. ప్రజాపాలన ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ లక్షలాది గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టలమందు పంపిణీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ బాలరాజు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.